

అందుబాటులో జాబితా

శ్రీకాకుళం సిటీ: ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సార్వజనిక ఆస్పత్రి, శ్రీకాకుళం పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వివరాల పరిశీలన అనంతరం ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ సిద్ధం చేశామన్నారు. ఈ లిస్టు శుక్రవారం విడుదల చేశామని, ఈ నెల 4లోపు అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. https://srikakulam.ap.gov.in అందుబాటులో ఉంచామని అన్నారు. అభ్యర్థులు తమ వివరాలు పరిశీలించి, ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, వాటిని 4వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా లిఖిత పూర్వకంగా ప్రభుత్వ వైద్య కళాశాల, శ్రీకాకుళం కార్యాలయానికి సమర్పించాలని కోరారు. తదుపరి దశల ప్రక్రియ, తుది మెరిట్ లిస్టు ప్రదర్శన తదితర వివరాలు అనంతరం తెలియజేస్తామన్నారు.

గంజాయి గుట్టురట్టు

- ఒడిశా కేంద్రంగా తయారీ
- ఎక్కువగా పట్టుబడుతున్న యువకులు
- పెరిగిన పోలీసుల నిఘా



ప్రజాశక్తి- పలాస

ఒడిశాలో సాగు ఆంధ్రా-ఒడిశా బోర్డరు మల్కన్ గిరి, ఆర్.ఉదయగిరి, మోహన, గజపతి బ్లాకుల్లో ఉన్న మారుమూల కొండలు, అటవీ ప్రాంతాల్లో గంజాయిని విరివిగా పండిస్తున్నారు. గిరిజనులను పావులుగా వినియోగించుకొని.. వారికి ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకూ బయానా ఇస్తూ... పండిస్తున్నారు. పంట పండిన తరువాత రైతుల నుంచి దళారులు ఒడిశా హరిద్దు వరకు వరకూ తీసుకువచ్చి అక్కడ నుంచి కూలీలు, చిన్నచిన్న దళారులకు అప్పగిస్తారు. నిఘా లేకపోతే రైలు మార్గం, నిఘా ఎక్కువయితే రోడ్డు మార్గం గుండా గంజాయిని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబాయి ప్రాంతాలకు తరలిస్తుంటారు. పది కిలోలకు ఒక్కో కూలీకు రూ.ఆరేడు వేలు నుంచి వారి చేసిన సాహసం బట్టి రూ.10వేల వరకూ ఇస్తుంటారు. అయితే తమకు నిజమైన వ్యాపారి ఎవరనేది తెలియదని, కనీసం వారి ఫోన్ నెంబర్లు కూడా అందుబాటులో ఉండవని కూలీలు చెబుతున్నారు. కేవలం దళారులు ఫోన్ చేసి ఫలానా వ్యక్తి వేసుకున్న దుస్తుల కలర్, ఎత్తు ఆధారాలు చెప్పి సరుకు ఇవ్వాలని ఆదేశిస్తారు. ఆ ఆనవాళ్లు ప్రకారం గంజాయి నిల్వలు అందజేస్తామని పోలీసు దర్యాప్తులో నిందితులు అంగీకరిస్తుంటారు. ఏదేమైనాప్పటికీ గంజాయి పలాస కేంద్రంగా ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుంది. ఒడిశాలో కొనుగోలుచేసి టీనేజర్ల ద్వారా రవాణా చేయించుకుని ఇక్కడ విక్రయిస్తున్నారు.

30 శాతం యువకులే..

కేసుల 30 శాతం యువకులు, టీనేజర్లు దొరుకుతున్నారు. స్మగ్లర్లు రవాణాకు ఎక్కువగా టీనేజర్లనే వినియోగిస్తున్నారు. ఒడిశా, ఛత్తీస్గఢ్ ప్రాంతాల్లో సాగు తప్ప ఇతర ఆదాయ మార్గాలులేవు. దీంతోపాటు అధికంగా పేదలు పోడు వ్యవసాయం చేసి జీవిస్తున్నారు. ప్రధానంగా ఒడిశాలో జనులకు ఇతరులపై ఆధారపడాల్సి వస్తోంది. గతంలో పురుషులతో అధికంగా రవాణా చేస్తుండేవారు. బస్సులు, కార్డు లైన్లు, రైలు మార్గంలో గంజాయి మహారాష్ట్ర కేరళ, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాలకు తరలించి, అక్కడ దళారులకు అందజేస్తున్నారు. గరంలో కాశీబుగ్గ పోలీసులకు పట్టుబడిన ద్వారా వివిధ మార్గాలు, వివిధ రూపాల్లో గంజాయి, రవాణా జరిగేది. అక్రమ రవాణా అరికట్టడం, పట్టుకొని, జైలుకు తరలించడం, వారికి కఠిన శిక్ష నేపథ్యంలో గంజాయి స్మగ్లర్లు రూటు మార్చారు. టీనేజర్లయితే ఎవరికీ అనుమానం రాదు. పైగా సులభంగా గంజాయి తీసుకువెళ్లి నిర్దేశించిన స్థలాలకు చేర్పించవచ్చని స్వగపు పథకం వేసుకున్నారు. రెండు నెలల నుంచి ఈ ప్రాంతంలో పట్టుబడుతున్న గంజాయి స్మగ్లర్లలో టీనే ఉండడం వారి వ్యూహానికి బలం చేకూరుతోంది. కొంత మంది కుటుంబం గడవక, మరికొంతమంది అత్యాసకు పోయి గంజాయిని తరలిస్తున్నారు. పట్టుబడిన ప్రతిఒక్కరూ కుటుంబ ఆర్థిక పరిస్థితి వల్లే గంజాయి రవాణాచేయాల్సివస్తోందని దెబుతున్న విషయం. విదితమే ఒడిశాలో సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో గంజాయి రవాణా చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని అసకుపోయి ఆంధ్రాలో పోలీసులకు పట్టుబడుతున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో నిఘా పెట్టడంతోపాటు సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే గుంజా తరలింపునకు యువత ముందుకొచ్చే అవకాశముండదన్న వాదన వినిపిస్తోంది.

పలాస రైల్వే పోలీసులకు గతనెల 125 గంజాయి పట్టుబడింది. కనీసం గంజాయి అంటే ఏమిటో కూడా తెలియని వయసులో డబ్బులకు ఆశపడ్డారు. స్మగర్లగా వారు అవతారం ఎత్తి పోలీసులకు పట్టుబడ్డారు. అలాగే ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబరు పది వరకు 41 కేసులు నమోదయ్యాయి. 43 మంది నిందితులు పట్టుబడ్డారు. 208 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.



నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు (ఫైల్)

ఇటీవల పట్టుబడిన వివరాలు

రాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి గత నెల 1న తన పోలీసు బృందంతో పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుస్తుండగా... ఐదుగురు 85 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. అందులో కనీసం 20 ఏళ్లు నిండని యువత ముగ్గురు ఉన్నారు. గంజాయి రవాణా చేసి అక్కడున్న బ్రోకరు అందజేస్తే... రూ.10 వేలు వస్తాయని చెప్పడంతో తరలిస్తుండగా పట్టుబడ్డారు.

తమిళనాడు తూత్కుడి జిల్లాకు చెందిన మారీష్ రాయగడ ప్రాంతానికి చెందిన రాహుల్ వద్ద 14 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. సరకును సంచుల్లో నింపి రైలు ద్వారా వెళ్లేందుకు గత నెల 26న పలాస రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. వచ్చాడు. ప్లాట్ ఫాంపై జిఆర్పి సిబ్బంది తనిఖీల్లో పట్టుపడ్డాడు.

ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన సాగర్ బెహ రాము 21.30 కిలోల గంజాయితో కొజ్జిరియా జాతీయ రహదారి వంతెన వద్ద కవిటి పోలీసులు గత నెల 4న అరెస్టు చేశారు.

ప్రత్యేక దృష్టి పెట్టాం



ఎస్పి కె.వి.మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల ఎక్కువగా టీనేజ్ యువతతో గంజాయి రవాణా చేస్తున్నారు. ఈ విషయంపై తాము పూర్తిస్థాయి దృష్టి పెట్టాం. ఇటువంటి మహిళలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నాం. గంజాయి రవాణా ఏ రకంగా చేసినా వెంటనే చర్యలు తీసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నాం.

- పి.సూర్యనారాయణ, కాశీబుగ్గ సిఐ

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన అవసరమని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక సేవలు విభాగం ఆధ్వర్యాన అక్టోబరు నుంచి డిసెంబరు త్రైమాసికానికి మీ మూలధనం మీ హక్కు అనే ప్రత్యేక ప్రచార కార్యక్రమం ప్రచార పోస్టర్ కలక్టరేట్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు సేవలు పారదర్శంగా ప్రజలకు చేరాలని అన్నారు. నిద్ర ఖాతాలు (వినియోగంలో లేనివి)ల్లో ఉన్న డబ్బులు వినియో గదారులకు చేరాలని చెప్పారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు వివరిస్తూ జిల్లాలో డెఫ్ రూపంలో ఉన్న రూ.87.13 కోట్ల ప్రజాధనం వారికి సంబంధించిన వారికి చెందేలా చేసి తద్వారా జిల్లాలో మొత్తం రూ.4,21,944 ఈ తరహా ఖాతాలు కలిగిన లబ్ధిదారులకు మేలు చేకూరాలా చేయడం లక్ష్యంగా చెప్పారు. అలానే భీమా సంస్థల్లో ఉన్న ఇటువంటి నిద్ర ఖాతాలను వారికి అందేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని బ్యాంకుల జిల్లాస్థాయి అధికారులు, నియంత్రణ అధికారులు ప్రధాన బీమా సంస్థలు మ్యూచువల్ ఫండ్, పెన్షన్ ఫండ్ విభాగాల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈ శిబిరాల సందర్భంగా బ్యాంకులు, బీమా సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి ఖాతాదారులకు నిద్ర ఖాతాలు క్లెయిమ్ చేయని డిపాజిట్లు, వాటిని తిరిగి పొందే విధానం గురించి సమాచారాన్ని అందిస్తాయన్నారు. అలాగే భారత ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం షార్ట్ ఫిలిం ప్రదర్శన ద్వారా ఆర్థిక అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, బిసి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డ్వామా పీడీ సుధాకరరావు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ పైడి రాజా తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అంగన్వాడీ కేంద్రం కూల్చివేత

గుర్తుతెలియని వ్యక్తుల బరితెగింపు

ప్రజాశక్తి - పొందూరు

పొందూరు మండలం కొంచాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి కూల్చివేశారు. నిర్మాణ శిథిలాలు కూడా తరలించి ఆనవాళ్లు లేకుండా చేశారు. గ్రామంలోని సర్వే నంబరు 45-22 ఎల్‌పిఎం నంబరు 953లో అంగన్వాడీ కేంద్రం ఉంది. దశాబ్దాలుగా వినియోగించిన ఈ కేంద్రం శిథిలావస్థకు చేరడంతో, 2023లో గ్రామంలోని ప్రైవేటు భవనంలోకి మార్చారు. శిథిలావస్థకు చేరిన ఈ భవనాన్ని తొలగించాలని ఐసిడిఎస్ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ ప్రాంతంలో నూతన అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇంతలో రాత్రికి రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ఉదయం విధులకు వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, విఆర్ఒ ప్రకాశరావు కూల్చివేసిన అంగన్వాడీ కేంద్రం ప్రాంతాన్ని పరిశీలించారు. గ్రామస్తులను ఆరా తీయగా ఎవరూ తెలీదని బదులిచ్చారు. ఈ ఘటనపై అధికారులు పొందూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



కూల్చివేసిన అంగన్వాడీ కేంద్ర స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం సిటీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

అమర వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దావాస్, అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఏడు డే అండ్ నైట్ కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీని ఎస్పి కె.వి.మహేశ్వరరెడ్డి ఆధ్వర్యాన నిర్వహించగా, కలెక్టర్, జెసి ఫర్మాన్ అహమ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథీరాజు, ఎమ్మెల్యే గొండు శంకర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని అమర వీరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలు మన దేశ ఐకమత్యం, సమగ్రతకు పునాదిగా చెప్పారు. వారి స్ఫూర్తి మనందరికీ ప్రేరణగా నిలుస్తుంది. యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఎస్పి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యత మార్గం, అమర వీరుల త్యాగాలు మనందరినీ దేశభక్తి వైపు నడిపిస్తున్నాయని అన్నారు. సమాజ భద్రత, దేశ ఐకమత్యం కాపాడడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమన్నారు. పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి సామాజిక ఐక్యతకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు, పోలీసులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి కె.వి.రమణ, డిఎస్‌పిలు వివేకానంద, శేషాద్రి పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గ డివిజన్ పరిధిలో పోలీసుల అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ, కాశీబుగ్గ రూరల్, సోంపేట పోలీసు స్టేషనుల సిఐలు పి సూర్యనారాయణ, మంగరాజు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు దగ్ధం



కాలిపోతున్న పూరిళ్లు

ప్రజాశక్తి - లావేరు

మండలంలోని బుడుమూరులో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు దగ్ధమయ్యాయి. బాధితులు, స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు ముంత శ్రీరామ్ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా నిప్పులు అంటుకుని మంటలు వ్యాపించాయి. ఆ ఇంటితో పాటు అదే వరుసలో ఉన్న ఆయన సోదరుడు ముంత గోపి, ముంత పైడిరాజు ఇళ్లు కూడా మంటలు అంటుకొని కాలి బూడిదయ్యాయి. అగ్ని ప్రమాద సమయంలో బాధితులు కూలి పనులకు వెళ్లడంతో ఇంట్లో ఉన్న సామగ్రి, దుస్తులు, డబ్బులు, బంగారం అన్నీ అగ్నికి ఆహుతి కావడంతో కట్టుబట్టలతో మిగిలారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న రణస్థలం అగ్నిమాపక సిబ్బంది వాహనంతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. సంఘటనా స్థలాన్ని తహశీల్దార్ జి.ఎల్.ఇ శ్రీనివాసరావు, ఎంఆర్ఐ శివ హారతి, విఆర్ఒ రాంబాయి పరిశీలించారు.

కాలి బూడిదైన కుమార్తె పెళ్లి డబ్బులు, బంగారం

శ్రీరామ్ తన కుమార్తె వివాహానికి ఇంట్లో ఉంచిన మూడున్నర తులాల బంగారం, రూ.ఐదు లక్షల నగదు మంటల్లో కాలిపోయాయి.

రూ. 33 లక్షల ఆస్తినష్టం

ముంత గోపి ఇల్లు నిర్మించుకోవడానికి అప్పు తెచ్చిన దాచిన నగదు రూ.2.50 లక్షలు, రెండున్నర తులాల బంగారం అగ్నికి ఆహుతైంది. తిండి గింజలు, సామాన్లు, రేషన్‌కార్డులు, ఆధార్, బ్యాంకు పుస్తకాలు, భూమిహక్కు పత్రాలు తదితర విలువైన సామగ్రి, దుస్తులు, విద్యుత్ మీటర్‌తో పాటు వంట పాత్రలు మొత్తం కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో మొత్తం రూ.33 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. అగ్ని ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో కనీసం ఇంట్లో ఉన్న డబ్బులు, బంగారం, విలువైన పత్రాలు బయటకు తెచ్చేందుకు వీల్లేకుండా పోయింది. బాధితులకు రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి కావడంతో గూడు లేక పిల్లలతో చలికాలంలో బయట ఎలా బతకాలని భోరున విలపించారు.

బాధితులను ఆదుకుంటాం

అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని, వారికి పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు హామీనిచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఆయన గ్రామానికి చేరుకుని కాలిపోయిన ఇళ్లను పరిశీలించారు. సర్వం కోల్పోయామని బాధితులు ఎమ్మెల్యే వద్ద విలపించగా, వారిని ఓదార్చి ఆదుకుంటామని భరోసానిచ్చారు. ప్రభుత్వ తక్షణ సహాయంగా రూ.ఐదు వేల నగదు, 10 కిలోల బియ్యం, వంటపాత్రలు, దుస్తులు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. అగ్ని ప్రమాద బాధిత మూడు కుటుంబాలకు రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు కె.సత్యనారాయణ, పెంకి చైతన్యకుమార్ దుస్తులు, వంటసామగ్రి, ఇతర నిత్యావసర సరుకులతో కూడిన కిట్లు అందజేశారు. కార్యక్రమంలో పి.సుజాతా, చిన్ని, సర్పంచ్ ప్రతినిధి పెదనాయన చిట్టిబాబు తదితరులున్నారు.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

డ్రైవింగ్‌లో పూర్తి నైపుణ్యాన్ని సాధించాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

డ్రైవింగ్‌లో పూర్తి నైపుణ్యాన్ని సాధించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. ఆర్‌టిసి హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకున్న 32 అభ్యర్థుల్లో పది మంది అభ్యర్థులను డ్రైవింగ్ శిక్షణకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపి డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా హెవీ లైసెన్స్ పొందేందుకు లైట్ మోటారు వెహికిల్ లైసెన్స్ ఉన్న ఎస్‌సి అభ్యర్థుల నుండి ఇటీవల ధరఖాస్తులు కోరగా 32 అభ్యర్థులు దరఖాస్తులు పెట్టకోవడం జరిగిందన్నారు. 32 అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, డ్రైవింగ్ లో వారి ప్రావిణ్యాన్ని పరిశీలించి 32 మందిలో పది మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 31వ తేదీ నుంచి 32 రోజుల పాటు డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రైవింగ్‌లో ఉన్నటువంటి మెళకువలు నేర్చుకుని డ్రైవింగ్ లో ప్రావీణ్యం సాధించాలని అభ్యర్థులకు ఆయన సూచించారు. శిక్షణా కాలంలో పూర్తిస్థాయిలో హాజరు కావాలన్నారు. హెవీ లైసెన్స్‌లతో యువత డ్రైవింగ్‌లో ఉపాధి పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఆర్.గడ్డెమ్మ, డిపిటిఒ సిహెచ్.అప్పలనారాయణ, ఆర్‌టిసి డిపో-1 డిఎం అమరసింహులు, ఆర్‌టిసి పిఆర్ఒ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి శిక్షణను ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

స్కానింగ్ సెంటర్లకు నిబంధనలు తప్పనిసరి

ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష

ప్రజాశక్తి - శ్రీకాకుళం

స్కానింగ్ సెంటర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లు సందర్శించే ముందు తెలియజేయాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై డివిజన్ స్థాయి సమావేశాన్ని ఆర్‌డిఒ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లను సందర్శించే ముందు తెలియజేస్తే కమిటీ సభ్యులు, తహశీల్దార్ వస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహనా సదస్సులు నిర్వహించేటప్పుడు పత్రికలకు తెలియజేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై థియేటర్లలో స్లైడ్స్ వేయాలన్నారు. నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై స్కానింగ్ కేంద్రాల్లో డిస్‌ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని స్కానింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఉన్నా, రికార్డులు వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో కమిటీ అధ్యక్షులు అదనపు డిఎంహెచ్ఒ, డిటిసిఒ టి.శ్రీకాంత్, సభ్యులు జిజిహెచ్ గైనకాలజిస్ట్ పి.స్వర్ణలత, జిజిహెచ్ పీడియాట్రిషన్ విద్యాసాగర్, రేడియాలజిస్ట్ రాజేష్ కుమార్ ప్రదాన్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.సరళ కుమారి, హెల్త్ ఎడ్యుకేట్ మోహిని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సాయి ప్రత్యూష

శిథిలావస్థలో వసతిగృహాలు

- శ్లాబ్ నుంచి ఊడి పడుతున్న పెచ్చులు
- తలుపుల్లేని కిటికీలు
- అందని ట్రంకు పెట్టెలు
- తప్పని తాగునీటి కష్టాలు



శిథిలావస్థలో ఉన్న ప్రియాగ్రహం బిసి బాలుర వసతిగృహం

ప్రజాశక్తి - పోలాకి

పేరుకు సంక్షేమ వసతిగృహాలైనా, అందులో ఉన్న విద్యార్థులకు మాత్రం సంక్షేమం లేదు. ఎప్పుడు ఏ క్షణంలో శ్లాబు నుంచి పెచ్చు ఊడి మీద పడుతుందోనన్న ఆందోళన. బీటలు వారిన ప్రహరీ, కిటికీలు ఉన్నా వాటికి తలుపులు పాడవడంతో విష సర్పాలు ఎటువైపు నుంచి వస్తాయోనన్న భయం వారిని వెంటాడుతున్నాయి. వీటితో పాటు ఇతర సమస్యలు ఉండనే ఉన్నాయి. పోలాకి మండలంలో రెండు బిసి సంక్షేమ బాలుర, ఒక సోషల్ వెల్ఫేర్ బాలుర వసతిగృహం, కెజిబివి, ఆదర్శ పాఠశాల వసతిగృహాలు ఉన్నాయి. ఇందులో కెజిబివి పాఠశాలలో 206 మంది హైస్కూల్, 63 మంది జూనియర్ కళాశాల బాలికలు ఉన్నారు. ఆదర్శ పాఠశాలలో 9, 10 ఇంటర్మీడియట్ కలిపి వంద మంది బాలికలు ఉన్నారు. బిసి, సోషల్ వెల్ఫేర్ వసతిగృహాల్లో 160 మంది బాలురు ఉన్నారు. ప్రియాగ్రహంలోని బాలురు వసతిగృహం పూర్తిగా శిథిలావస్థలో ఉంది. శ్లాబ్ పెచ్చులూడి ఏ క్షణంలో ఎవరి మీద పడుతుందోనని విద్యార్థులు భయాందోళనలు చెందుతున్నారు. శిథిలావస్థ భవనం కావడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. మరోవైపు మౌలిక సౌకర్యాలూ ఇక్కడ కరువయ్యాయి. ప్రహరీ బీటలు వారి గోడలు పడిపోయాయి. కిటికీలకు తలుపులు ఊడిపోయాయి. రాత్రి సమయాల్లో విష సర్పాలు లోపలకు వస్తాయేమోనన్న భయంతో విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ పనిచేసిన ట్యూటర్స్‌కి రెండేళ్లుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో వారు మానేశారు. దీంతో వార్డెన్ వారిని తిరిగి చేర్పించి తన సొంత డబ్బులు వారికి జీతంగా ఇస్తున్నారు. విద్యార్థులు వారి దుస్తులు, పుస్తకాలను భద్రపరుచుకునేందుకు ట్రంకు పెట్టెలను కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. 15 ఏళ్ల కిందట ఇచ్చినవి పాడైనా వాటినే విద్యార్థులు వాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శిథిలావస్థలో ఉన్న భవనం నుంచి సురక్షిత భవనానికి విద్యార్థులను తరలించాల్సిన అవసరం ఉంది. అదే శిథిల భవనంలో కొనసాగిస్తే విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది.

కెజిబివిలో తాగునీటి సమస్య

గంగివలసలోని కెజిబివి పాఠశాలకు తాగునీటి సమస్య వెంటాడుతోంది. ఇక్కడ 269 మంది బాలికలు ఉన్నారు. వీరికి తాగునీటికి ఒక్క మోటారు ఉంది. దీంతో వచ్చిన నీరు సరిపోవడం లేదు. దీంతో మరో మోటారును పాఠశాల సమీపంలో వేయకుండా కిలోమీటరు దూరంలో వేశారు. రాత్రి సమయంలో బాలికలు నీటి కోసం దూరం వెళ్లడం ఇబ్బందిగా ఉంది. వాడుక నీరు బాగా లేకపోవడంతో దురదలు వస్తున్నాయని విద్యార్థినులు చెప్తున్నారు. మెనూను అమలు చేస్తున్నా, ఒక్కోసారి నాణ్యత బాగోవడం లేదని తెలిపారు.



పెచ్చులూడిన బాలుర వసతిగృహం



పర్యటిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

నష్టపోయిన రైతులకు ఆదుకుంటాం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంట ముంపునకు గురైన రైతులకు ఆదుకుంటామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని ఇన్నీసుపేట, తులసిగాం పంచాయతీ పద్మాపురం గెడ్డ వర ప్రాంతాల్లో ముంపునకు గురైన పంట పొలాలను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నష్టాలను అంచనా వేయాలని తహశీల్దార్ వెంకటరావు, ఎంపిడిఒ ప్రభాకరరావు, ఎఒ అజయ్‌కుమార్‌లకు ఆదేశించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, డి.కామేశ్వరరావు, సారథి, శంకర్‌నారాయణ, పైల వాసు, గురునాథ్, హేమరాజు, భైరాగి, కామరాజు, రామయ్య పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి- పలాస

మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వరి పంట రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలంలోని కంబిరిగాం, కేదారిపురం తదితర ముంపు ప్రాంతాల్లో వైసిపి నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం దానగోరకు చెందిన సవర లావణ్య వరద నీటిలో కొట్టుకు పోయిన ప్రాంతం, వరహాల గెడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద నీటిలో మునిగి మృత్యువాత పడిన లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి బత్తిన హేమేశ్వరరావు వైసిపి మండల అధ్యక్షుడు దువ్వాడ రవికుమార్, చినంచల ఎంపిటిసి బమ్మిడి దుర్యోధన, కేదారిపురం సర్పంచ్ బోడసింగి ధనుంజయ పాల్గొన్నారు.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న చంద్రశేఖర్

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు నాయుడు ప్రజాదర్బార్ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తే వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే రవికుమార్ తగు చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని చంద్రశేఖర్ కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు పివివికె రాజు, చౌదాల గోవిందరావు పాల్గొన్నారు.



వరదనీరు తరలింపు పనులను పరిశీలిస్తున్న ఆర్‌ఎండ్‌బి ఎఇ రాజు

ముమ్మరంగా వరదనీరు తరలింపు

పొందూరు: మండలంలోని తోలాపి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోకి చేరిన వరదనీరును బయటకు తరలించే పనులను శుక్రవారం ఆర్‌అండ్‌బి ఎఇ పి.టి.రాజు ఆధ్వర్యంలో చేపట్టారు. మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు పాఠశాల ప్రాంగణంలో గల సుబ్బినాయుడు చెరువులోకి వరదనీరు భారీగా చేరింది. దీంతో పాఠశాల భవనాల చుట్టూ చేరిన వరదనీరును ఎమ్మెల్యే కూన రవికుమార్ పరిశీలించి తక్షణమే నీటి తరలింపు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణం నుంచి జెసిబి సహాయంతో పెద్దగా కాలువలను తవ్వి వరదనీటిని ప్రధాన రహదారిలో గల కాలువలోకి పంపించే పనులను చేపట్టారు. కార్యదర్శి జనార్దన్, స్థానిక నాయకులు ఉన్నారు.

నేడు మంత్రి పర్యటన

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేస్తారని టిడిపి మండల అధ్యక్షులు పి.అజయ్‌కుమార్, టిడిపి నాయకులు కె.బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రూ.మూడు లక్షలు వృథా

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని తెప్పలవలస నుంచి పాపారావుపేట వెళ్లే రహదారి గతుకులతో చాలా అధ్వానంగా తయారైంది. ఆరోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నానా అవస్థలు పడేవారు. జూన్ 1న చినుకు పడితే చిత్తడే అనే శీర్షికన 'ప్రజాశక్తి' దినపత్రికలో ప్రచురిండంతో అధికారులు స్పందించి రూ.3 లక్షలతో మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు మళ్లీ రహదారి పాడై గోతులమయమైంది. రూ. 3 లక్షలు వథా అయి మూణ్నాళ్ల ముచ్చటగా ఈ రోడ్డు మిగిలింది. రోడ్డు పనులు చేసేటప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణలో పనులు చేస్తే ఇలా జరిగి ఉండేది కాదని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు.



తెప్పలవలస, పాపారావు పేట రహదారి పరిస్థితి

నిలిచిన నీరు.. పాడవుతున్న రోడ్లు



పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో నీరు నిలిచి పాడైన రోడ్డు



నిలిచిన నీరు బయటకు పంపిస్తున్న మున్సిపల్ సిబ్బంది

శ్రీకాకుళం సిటీ: నగరంలో డ్రైనేజ్ సౌకర్యం సక్రమంగా లేక, రోడ్డు కంటే డ్రైనేజీలు ఎత్తులో ఉండటం, రోడ్డుమీద నిలిచిపోయే నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడం వంటి సమస్యలు వెంటాడుతున్నాయి. తారు రోడ్డుపై నీరు నిలిచిపోవటం వలన రోడ్డు పాడై, రోడ్డుపై రాళ్లు తేలుతున్నాయి. నగరంలో చాలాచోట్ల రోడ్లపై నీరు నిలిచి పోయింది. శుక్రవారం వర్షాలు తగ్గటంతో నిలిచిన నీరును ఆయిల్ ఇంజన్ల ద్వారా బయటకు పంపే ప్రయత్నాన్ని మున్సిపల్ అధికారులు చేపడుతున్నారు. రోడ్లు మాత్రం పాడయ్యాయి. గత ఐదురోజులుగా విస్తారం గా కురిసిన వర్షాలకు నీరునిలిచి రోడ్లపై రాళ్లు తేలు తున్నాయి. గత కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కుర వడం, నాలుగైదు రోజుల పాటు రోడ్లపై నీరు నిలిచి పోవడంతో రోడ్లు పాడయ్యాయి. ప్రస్తుతం నిలిచి పోయిన నీటిని తొలగించే చర్యలు చేపడుతున్నారు. మరో పక్క పాడైనరోడ్లు మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ ప్రసాదరావు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని మతలబుపేటలో రూ.1.30 కోట్లతో ఉపాధి హామీ నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లు, డ్రైనేజీలను ఆయన ప్రారంభించారు. తమ గ్రామ పంచాయతీకి అడగగానే రూ.కోటి 30 లక్షలు అభివృద్ధి పనులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రవికుమార్‌కు మాజీ సర్పంచ్ నూక వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు నూక ప్రభాకర్, సనపల రాజు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగి రాష్ట్ర అభివృద్ధి చిన్నాభిన్నమైందన్నారు. ప్రస్తుత సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖా మంత్రి లోకేష్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేటట్టుగా విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నూక కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, టిడిపి నాయకులు పల్లి సురేష్, అంబల్ల రాంబాబు, యండ రామారావు, జనసేన మండల అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్ పైడి మురళీమోహన్, ఎంపిడిఒ ఎం.పావని తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా చెల్లించాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతో తో పాటు రైతులకు పంటల బీమా వెంటనే చెల్లించాలని సిపిఎం నాయకులు బి.ఆనందరావు డిమాండ్ చేశారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వరి చేను నీటిలో మునిగి నాలుగు రోజులు గడిచిందన్నారు. నీరు తగ్గక కంకులు కుళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మునిగిన పొలాలను పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెట్టి చేతికి పంట వస్తుందన్న తరుణంలో పంట నష్టపోవడం రైతు కంటి నీరు తెప్పిస్తుందని అన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కౌలు రైతులకు గుర్తించి ప్రతి సెంటుకూ పెట్టిన పెట్టుబడిని నష్టపరిహారంగా అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కంటి తుడుపు ప్రకటనలు, చర్యలు రైతుకు ఊరటనివ్వవని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హితవుపలికారు. పంటల బీమా పథకంలో నిబంధనలు వల్ల రైతులను దోచేసి కార్పొరేట్లకు పెంచే పథకంగా మార్చుతున్నారే తప్ప రైతుకు ఉపయోగం లేకుండా పోతుందని వాపోయారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా పాలకులు తమ విధానాలు విడనాడి రైతులకు పంటల బీమా అందేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బి.రామకృష్ణ, చంద్రయ్య, ఎన్.మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు


తోటాడ సర్పంచ్‌గా శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస



శ్రీనివాసరావు

మండలంలోని తోటాడ సర్పంచ్‌గా బెండి శ్రీనివాసరావును నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల తోటాడ సర్పంచ్‌గా కొనసాగిన మెట్ట శారద కొద్దిరోజుల క్రితం వెలువడిన డిఎస్‌సి ఫలితాల్లో ఉపాధ్యాయురాలిగా ఎంపికై జిల్లాలోని సంతబొమ్మాళి మండలంలో బాధ్యతలు చేపట్టడంతో సర్పంచ్ పదవికి శారద రాజీనామా చేశారు. ఆమె రాజీనామాతో పదవి ఖాళీ కావడంతో ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్న బెండి శ్రీనివాసరావును సర్పంచ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 26(1) ప్రకారం ఈ నియామకాన్ని అధికారులు చేపట్టారు. గ్రామపంచాయతీ పరిపాలన అభివృద్ధి నిధుల వినియోగం వంటి బాధ్యతలు అప్పగిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి దోహదపడాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఒ రోణంకి వెంకటరావు, పంచాయతీ విస్తరణ అధికారి అన్నెపు గోపాలరావు శ్రీనివాసరావుకు ఉత్తర్వులు అందజేశారు. శ్రీనివాసరావు నియామకంపై టిడిపి నాయకులు బుడుమూరు సీతారాం, నీటి సంఘం అధ్యక్షుడు హనుమంతు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కూన అమ్మాజీ, బెండి రామ్మోహన్, వార్డు మెంబర్స్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



కృష్ణను సన్మానిస్తున్న బ్యాంకు అధికారులు

కృష్ణ సేవలు వెలకట్టలేనివి

రణస్థలం: రణస్థలం యూనియన్ బ్యాంకులో ఆఫీసు సబార్డినేట్‌గా 40 ఏళ్లుగా పనిచేసిన మజ్జి కృష్ణ సేవలను వెలకట్టలేమని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గంధి వి.సతీషా గౌతమ్ అన్నారు. కృష్ణ ఉద్యోగ విరమణ సందర్భంగా బ్యాంకు ఆవరణలో శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులకు, కస్టమర్లకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ 40 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఎంతోమంది మేనేజర్‌లు, ఉద్యోగులతో క్రమ శిక్షణతో మెలిగి అందరి మన్ననలు పొందారన్నారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతాదారులకు కృష్ణ చేసిన సేవలు మరువ రానివన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

టెక్కలి: రైతాంగాన్ని భయపెట్టిన మొంథా తుఫాన్ ధాటికి వ్యాపార వాణిజ్య కార్యకలాపాలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని నీటి సంఘ మాజీ అధ్యక్షులు సత్తారు వెంకటరమణ ఒక ప్రకటనలో కోరారు. వర్షాలతో పాటు ఈదురు గాలులు వల్ల వరి పంట నేలకొరిగి రైతులు నష్టపోయారని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించలేక ఒక రకమైన నష్టం రైతులు చవి చూశారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకృతి పగబట్టి రైతును నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను వల్ల నష్ట పోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి కూటమి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. దళారులు లేకుండా రైతుల ఖాతాల్లోకి నేరుగా జమచేసి చిత్తశుద్ధి నిరూపించకోవాలన్నారు.

మెయిన్ రోడ్డులో గోతులు పూడ్చేదెప్పుడు?

అధికారులకు నిలదీసిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పట్టణంలో మెయిన్ రోడ్డులో ఉన్న గోతులు పూడ్చకపోవడంతో ప్రమాదాల సంభవించి గాయాలు పాలవుతున్నారని మున్సిపల్ వైస్ భారతీదివ్య, లాభాల స్వర్ణమణి అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం కౌన్సెల్ సాధారణ సమావేశం నిర్వహించారు. మెయిన్ రోడ్డు గోతులు పూడ్చకపోవడంతో అనేక మంది గోతుల్లో పడి గాయాలు పాలవుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్న కోతుల సమస్య పరిష్కరించాన్నారు. గతంలో గృహ నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్ల స్థలాలు, రుణాలు ఇవ్వలేదని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఆన్‌లైన్‌లో ఇళ్లు ఇచ్చినట్లు ఉందని, వారి పరిస్థితి ఏమిటని కౌన్సిలర్ మధుమూర్తి ప్రశ్నించారు. కమిషనర్ రమేష్ మాట్లాడుతూ కోతులు సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయి కమిటీ దరఖాస్తు చేశామని, వారి నుంచి అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. పురుషోత్తపురంలో తాగునీరు సక్రమంగా అందడం లేదని కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు మార్పు చేసినప్పుడు సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడం లేదని సభ దృష్టికి తీసుకెళ్లారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

'ఐతమ్' విద్యార్థికి రూ.33.3 లక్షల వార్షిక వేతనం



అభినందిస్తున్న నాగేశ్వరరావు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థి తమ ప్రతిభతో మరోసారి కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దిగ్గజ ఐటి సంస్థ సర్వీస్‌నౌ నిర్వహించిన తాజా ప్రాంగణ నియామకాల్లో, కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థి ఎం.ఎ.వి.కె.రాఘవన్ ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు రాఘవన్‌ను శుక్రవారం అభినందించారు. ఎంపికైన విద్యార్థి ప్రారంభ వార్షిక వేతనం రూ.15.6 లక్షలు కాగా, అదనంగా రూ.17.74 లక్షల విలువైన షేర్లు పొందారన్నారు. అలాగే, చివరి సెమిస్టరులో రూ.60 వేలు వేతనంతో కూడిన ఆరు నెలల ఇంటర్న్‌షిప్ అవకాశం కూడా లభించిందని తెలిపారు. ఈ మూడు భాగాల సమ్మేళనంగా రాఘవన్ మొత్తం రూ.33.3 లక్షల వేతన అవకాశాన్ని పొందారని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థుల కృషి, సాంకేతిక నైపుణ్యం, వ్యక్తిత్వాభివృద్ధి శిక్షణల ఫలితమని, ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన మొదటి అడుగుగా నిలుస్తుందని తెలిపారు. సిఎస్‌డి విభాగాధిపతి డాక్టర్ టి.నరేష్, ప్లేస్‌మెంట్ డీన్ డాక్టర్ ఎం.సంతోష్‌కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్ డాక్టర్ వి.వి.వి.ఎస్.ఎస్.పి.ఎస్.శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారు. కోడింగ్ వర్క్‌షాప్‌లు, సమూహ చర్చలు, అభ్యాస ఇంటర్వ్యూ సెషన్‌లు వంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల విజయానికి దోహదపడ్డారని తెలిపారు.

రాపాకలో పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి- పొందూరు

మండలం రాపాకలో సర్పంచ్ ప్రతినిధి కొంచాడ గిరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రధానవీధితో పాటు, రజకవీధిలో ఎంతోకాలంగా పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు. చెత్తను జెసిబితో తొలగించి ట్రాక్టర్‌లో తరలించారు. ఈ పనులను కార్యదర్శి పి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.




రజకవీధిలో చెత్తను తొలగిస్తున్న జెసిబి

మెటల్ వేసి మర్చిపోయారు

ప్రజాశక్తి- మందస

మండలంలోని లోహరిబంద-కొత్తపితాళి రెండు కిలోమీటర్ల రోడ్డు బిటి రోడ్డుకు మంజూరైంది. ఈ రోడ్డు మెటల్ వేసి మిగతాది మర్చిపోయారు. హడావిడిగా ఐదారు నెలల కిందట ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే గౌతు శిరీష బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు మార్గంలో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సోంపేట మండలం యర్రాముక్కాంకు కలిపే రోడ్డు కావడంతో రెండు మండలాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. ఇటీవల కురిసిన మొంథా తుపాను వర్షాలకు ఎక్కడికక్కడ కోతకు గురయ్యాయి. ఆర్‌అండ్‌బి ఎఇ యామిని వివరణ కోరగా... కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించామని, కాంట్రాక్టర్‌ను పిలిచి మాట్లాడి రోడ్డు పూర్తికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మెటల్‌తో ఉన్న రోడ్డు

మురుగుతో అవస్థలు

పట్టించుకోని పాలకులు, అధికారులు

ప్రజాశక్తి- ఆమదాలవలస



యాళ్లవీధిలో నిలిచిన మురుగునీరు

మున్సిపాలిటీలోని 7వ వార్డు చింతాడలోని యాళ్ళవీధిలో మురుగు నీటితో సహవాసం చేస్తూ అవస్థలు పడుతున్నప్పటికీ తమ గోడును పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని అక్కడ ప్రజలు వాపోతున్నారు. గడచిన కొన్నేళ్లుగా మురుగునీరు నిలిచి రోగాల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పాలకులు, అధికారులు కనీసం తమవైపు కన్నెత్తి చూడడం లేదని సమస్యను పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగనీటి సమస్య పరిష్కరించాల్సిన అధికారులు, పాలకులు, మొద్దు నిద్ర వీడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో చింతాడ, అలికాం ప్రధాన రహదారి అవతల వైపుకు మురుగునీరు వెళ్లిపోయేదని కానీ కొన్నేళ్ల కిందట రహదారికి అవతల వైపున గృహ నిర్మాణాలు చేపట్టడంతో సిసి రహదారిపైనే గడచిన కొన్నేళ్లుగా మురుగునీరు నిలిచిపోతుందని, దీనివలన దోమలు వృద్ధిచెంది రోగాలబారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అక్కడి ప్రజలు వాపోతున్నారు. పలుమార్లు ఎమ్మెల్యే రవికుమార్, మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని పాలకులు, అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు సమస్యను పరిష్కరిస్తామని ఎప్పటికప్పుడు హామీ ఇవ్వడం గానీ పూర్తిస్థాయి పరిష్కారానికి చొరవ చూపడం లేదని వాపోతున్నారు. అందరిలాగానే తాము కూడా పన్నులు ప్రభుత్వానికి చెల్లిస్తున్నామని కానీ తమపై కక్ష ఎందుకో అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన మొంథా తుపానుకు నీరు భారీగా నిల్వ ఉండి విష సర్పాలు తిరుగుతున్నాయని, ఏ క్షణాన ఏమి జరుగుతుందోనన్న భయంతో కాలం వెళ్ళదీస్తున్నామని అక్కడి ప్రజలు చెబుతున్నారు. తమపై చిన్నచూపు ఎందుకు చూస్తున్నారో అర్థం కావడం లేదని వాపోతున్నారు.

ఏళ్ల తరబడి మురుగునీటిలో సహవాసం చేస్తున్నప్పటికీ తమ సమస్యపై ప్రజా ప్రతినిధులు, అధికారులు కనీసం దృష్టి సారించకపోవడం వారి పని తీరుకు అర్థం పడుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మురుగునీరు పోయేలా శాశ్వత పరిష్కారం చూపి తమను రోగాల బారి నుంచి ప్రమాదాలకు గురికాకుండా కాపాడాలని అక్కడ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



నివాళ్లర్పిస్తున్న కార్మిక యూనియన్ నాయకులు

రాజు ఆదర్శం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

కార్మిక నాయకుడు కె.రాజు ఆశయాలను సాధించడమే ఆయనికిచ్చే ఘనమైన నివాళని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.ప్రకాశరావు అన్నారు. నగరంలో మున్సిపల్ మస్తర్ పాయింట్ వద్ద శుక్రవారం కళ్యాణరాజు సంతాపసభను నిర్వహించారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజు వృత్తిపై నిబద్ధతగా వ్యవహరించే వారని, కార్మికులకు ఏ చిన్న కష్టం వచ్చినా వెంటనే స్పందించేవాడని కొనియాడారు. కార్మికుల సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబానికి, కార్మికులకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించాలన్నారు. సంతాపం తెలియజేసిన వారిలో గణేష్, మేకల.రామారావు, ఎన్.శరత్, శ్రీధర్, జ్యోతి, శ్రీను, ఎ.గణేష్, ఎ.జన, డి.యుగంధర్, ఎ.శంకర్ గణేష్, ఆర్.యుగంధర్, ఎ.శంకర్, కె.గణేష్, ఎ.రాము, ఎ.జ్యోతి, జె.మాధవి, ఎన్. లలిత, ఎన్.పార్వతి, ఆర్.ఈశ్వరమ్మ, డి.గంగ, ఎ.సీతమ్మ పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని కూన జమ్మన్నపేట గ్రామానికి చెందిన కూన నీలు రాణి (21) అనే వివాహిత శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ బి.హైమావతి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతురాలు రాణి గత కొంతకాలం నుంచి గైనిక్ సంబంధిత అనారోగ్యంతో బాధపడు తుందన్నారు. తల్లిదండ్రులు లేని మృతురాలు అనారోగ్య కారణంతో మానసిక క్షోభకు గురై ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకోవడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు వైద్యసేవల నిమిత్తం సరుబుజ్జిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు మృతురాలు అమ్మమ్మ ఉప్పాడ వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హైమావతి తెలిపారు. మృతురాలికి భర్త రవికుమార్‌తో పాటు రెండేళ్ల కుమార్తె ఉందన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- కోటబొమ్మాళి



ఆత్మహత్య చేసుకున్న మోహన్

మండలంలోని పెద్దబమ్మిడి పంచాయతీ నిమ్మాడ కాలనీకి చెందిన బలివాడ మోహన్ (45) నిమ్మాడ-తిలారు రోడ్డులోని గ్రానైట్ కంపెనీకి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసికొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య హేమలత, కుమార్తెలు ఉన్నారు. మృతుడు గత ఐదేళ్ళ క్రితం చిన్నబమ్మిడి కూడలిలోని వేబ్రిడ్జిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఇతని భార్య పెద్ద బమ్మిడిలో చిన్న కిరాణి షాపును నడిపేది. వ్యాపారం సక్రమంగా లేక తన చెల్లెలు శ్రీకాకుళం కుటుంబంతో వచ్చేయమనగా రెండు ఏళ్ల క్రితం కుటుంబంతో వెళ్లిపోయారు. శ్రీకాకుళం కొత్తరోడ్డు దగ్గర కిరాణి షాపు నడుపుతున్నారు. మృతుడు గత కొంత కాలంగా మనసికరుగ్మతతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదివరలో ఒక సారి ఇంట్లోనే ఉరివేసుకొనే ప్రయత్నం చేయగా, ఇంట్లో వారు గమనించి వారించారు. గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నిమ్మాడ కూడలి వద్ద తన అన్న తిరుపతి ఇంటికి వచ్చాడని, వారి కిరాణి షాపులోనే కాసేపు నిద్రించారు. అనంతరం వదిన వద్ద కొంత నగదు తీసుకుని వెళ్లిపోయాడు. అనంతరం తాడు కావాలని అడుగగా అమె లేదని చెప్పగాచ, అక్కడ నుంచి జలుమూడు మండలం కొండకామేశ్వరిపేట తన చెల్లెలు కరకవలస జ్యోతి దగ్గరికి వెళతానని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తరువాత ఎక్కడకు వెళ్లిపోయాడని ఎవ్వరు అడడకపోగా, మృతుడు చెట్టుకు ఉరివేసుకొని ఉన్న విషయం గ్రానైట్ సిబ్బంది చూసి స్థానిక పోలీసులకు, మృతుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా చేసి మృతదేహన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ బి.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

బస్సు ప్రమాదంపై కేసు నమోదు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని జొన్నవలస, మునగవలస గ్రామాల మధ్య అలికాం, బత్తిలి ప్రధాన రహదారిలో గురువారం రాత్రి జరిగిన బస్సు బోల్తాపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ట్రైనీ ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని పర్లాకిమిడి సెంచురియన్ ప్రైవేట్ యూనివర్సిటీకి చెందిన బస్సు విద్యార్థులతో పాటు డ్రైవర్, క్లీనర్, మరో వ్యక్తితో ఆమదాల వలస వైపు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. మునగవలస, జొన్నవలస మధ్య మలుపు వద్ద అతివేగంగా వస్తున్న బస్సును డ్రైవర్ అదుపు చేయలేకపోవడంతో బోల్తా పడటం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనలో గాయపడిన క్షతగాత్రులను స్థానికులు 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరిగిందని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇద్దరికి జైలు శిక్ష

శ్రీకాకుళం సిటీ: 2019లో జెఆర్‌పురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కేసులో ముద్దాయి నీలపు ఆదినారాయణకు జైలుశిక్ష పడినట్లు ఎస్‌పి మహేశ్వరరెడ్డి ప్రకటనలో తెలిపారు. గాయ పరిచినందుకు ముద్దాయిపై నేరం రుజు వైనందున శుక్రవారం శ్రీకాకుళంలో న్యాయ మూర్తి తీర్పు చెప్పారన్నారు. రెండేళ్లుసాధారణ జైలుశిక్షతో పాటు రూ.11వేలు జరీమానా విధించినట్లు వెల్లడించారు.

నేరం ఒప్పుకోవడంతో...

జి.సిగడాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని డిఆర్ వలసలో జూలై నెలలో శివాలయంలో నవ గ్రహ విగ్రహాలు ధ్వంసం కేసులో ముద్దాయి వేముల రామ కృష్ణ అనే వ్యక్తికి శుక్రవారం జైలు శిక్ష ఖరారైనట్లు ఎస్‌పి ప్రకటనలో తెలిపారు. పొందూరు కోర్టులో శుక్రవారం నేరాన్ని ఒప్పుకోగా న్యాయమూర్తి మూడు నెలల జైలు శిక్ష లేదా రూ.3వేలు జరిమానా విధించినట్లు చెప్పారు.


హెచ్‌సి శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎస్‌పి మహేశ్వరరెడ్డి

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

దీర్ఘకాలం పాటు జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ బొడ్డు శ్రీనివాసరావును జిల్లా ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు సేవ అనేది సమాజ భద్రత కోసం నిరంతర పోరాటం అని, కృషి, నిబద్ధత, క్రమశిక్షణతో చేసిన సేవలు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ గుర్తిస్తాయన్నారు హెడ్ కానిస్టేబుల్ సేవలను అభినందించారు. ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె.వి రమణ, ఆర్ఐ కృష్ణప్రసాద్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.కృష్ణం నాయుడు, ట్రెజరర్ భుజంగరావు, సభ్యులు జగదంబ పాల్గొన్నారు.


గోవిందమ్మను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

సేవలే గుర్తింపునిస్తాయి

ప్రజాశక్తి- రణస్థలం

చేసిన సేవలే ఉద్యోగులకు గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు. పైడిభీమవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన టేకి గోవిందమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గోవిందమ్మను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందమ్మ రణస్థలం మండలంలోనే పలు పాఠశాలల్లో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ప్రయోజకులను చేశారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాథంనాయుడు, పిన్నింటి భానోజీనాయుడు, లంక శ్యామలరావు, దాసరి బలరాం, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గోవిందమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


బాధితులకు చెక్కును అందజేస్తున్న ప్రమీల

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఆపదలో ఉన్న పేదలకు సిఎం సహాయనిధి ఒక వరమని ఎమ్మెల్యే సతీమణి, మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆమదాలవలస అర్బన్, రూరల్, బూర్జ మండలానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న 10 కుటుంబాలకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.4,18,458 చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, పివివికె రాజు, మాజీ కౌన్సిలర్లు గురుగుబెల్లి నాగేశ్వరరావు, బొడ్డేపల్లి లక్ష్మణరావు, టిడిపి నాయకులు కూన ఆంజనేయులు, వమరవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సరుకులు తనిఖీ చేస్తున్న అధికారులు

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మార్కెట్‌లోని అన్ని ఆహార పదార్థాలు ఆహార భద్రత చట్టం 2006 ప్రకారం భద్రత, ప్రమాణాలు పాటించాలని లేని పక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకొంటామని ఆహారభద్రత, ప్రమాణాల విభాగం శ్రీకాకుళం నగరం ఎఫ్ఎస్ఒ గరిగిపాటి శ్రీరాములు అన్నారు. మండలంలో కేశవరావుపేట, కుశాలపురం గ్రామాల వద్ద ఉన్న డిపార్ట్‌మెంట్ స్టోర్స్, స్వీట్ షాపులు, రెస్టారెంట్లను జిల్లా ఆహారభద్రత, ప్రమాణాల అధికారులు తనిఖీలు చేసి ఆహార పదార్థాల నాణ్యతా తనిఖీలకు శాంపిల్స్‌ను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్ఒ మాట్లాడుతూ ప్రతినెలా కొన్ని షాపులను ఎంపిక చేసి వాటిలో అమ్మకం చేస్తున్న సరుకుల నాణ్యత తనిఖీలు చేసి ప్రజలకు హానికరమైన ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.


పాల్గొన్న స్వయంశక్తి సంఘాల సభ్యులు

ఆర్థిక లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి- మందస

గ్రామీణ మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యులు పంచసూత్రాలు సక్రమంగా అమలు చేయాలని, సంఘంలో ప్రతి సభ్యులూ ఆర్థిక లావాదేవీలపై అవగాహన ఉండాలని వెలుగు ఐటిడిఎ ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మండలంలోని వీరభద్రలో మహిళా సంఘాలతో ఐకమత్యం సమావేశం శుక్రవారం నిర్వహించి అవగాహన కల్పించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అన్ని అర్హత ఉన్న సంఘాలకూ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైనంత రుణ సౌకర్యం కల్పిస్తామని వివరించారు. అంతర్గ అప్పులతో పాటు, బయోమెట్రిక్ విధానం ద్వారా సిఐఎఫ్. రుణాలు, స్త్రీనిధి ద్వారా అర్హతను బట్టి సంఘానికి రూ.8 లక్షలు వరకు రుణం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విఒఎ మోహిని, క్లస్టర్ కో-ఆర్డినేటర్ మీనాక్షి, గ్రామ సంఘం అధ్యక్షులు బి.శారద పాల్గొన్నారు.

పటేల్ జీవితం ఆదర్శం



అరసవల్లి : ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యేలు తదితరులు

ప్రజాశక్తి- కవిటి

సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని జిజె కాలేజ్ ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు, రాజపురం జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శివరాం ప్రసాద్ పాడి, కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వల్లభాయ్ పటేల్ భారత తొలి ఉపప్రధానిగా, హోంమంత్రిగా సేవలందించారని అన్నారు. అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆయనకు 'ఉక్కుమనిషి', 'ఇండియన్ బిస్మార్క్' అనే బిరుదులు లభించాయని వివరించారు.

నందిగాం : మండలంలోని పెద్దతామరాపల్లి మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన వల్లభాయి పటేల్ జయంతి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.హైమావతి. ఉపాధ్యాయులు బాలక శంకరరావు, పి.దుర్యోధనరావు, పి.వనిత, బి.మాధవి పాల్గొన్నారు.

కొత్తూరు : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, ఎన్‌సిసి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి.కృష్ణారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేసి కొండపోలమ్మ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు దుర్యోధన, శివకుమార్, సీతమ్మ, లోకేష్, దేవరాజు, రాధ, ఎన్ఎస్ఎస్ పిఒ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నరసన్నపేట: స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వల్లభాయి పటేల్ జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.లత అధ్యాపకులు పాల్గొన్నారు. ముందుగా ర్యాలీలు, ప్రతిజ్ఞలు నిర్వహించారు.

టెక్కలి : మండలంలోని ప్రవీణ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా నౌపడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, అధ్యాపకులు వి.భోగస్వామి, జి.రుక్మంగధరరావు, జి.కుమారి, కె.వెంకటరావు, హెచ్.స్రవంతి, హేమారావు, అప్పన్న, మల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పిఒ రామపాత్రుని రామారావు పాల్గొన్నారు.

అలాగే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ తెంబూరు గోవిందమ్మ ఆధ్వర్యాన వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒలు కె.లుక్‌పాలు, రెయ్యమ్మ, ధర్మారావు పాల్గొన్నారు.

పలాస : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వల్లభాయి పటేల్ జయంతి వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.మధు, సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.గిరిజ, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ పి.వెంకటరమణ, సైన్స్ విభాగ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ పట్నాయక్, లైబ్రేరియన్ బి.నరసింహులు పాల్గొన్నారు.

అరసవల్లి: సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యేలు నడికుదిటి ఈశ్వరరావు, గొండు శంకర్ అన్నారు. భారతదేశపు ఉక్కు మనిషి, ఏకీకృత భారత రూపశిల్పి అని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్దార్ పటేల్ పోషించిన అత్యంత ముఖ్యమైన పాత్ర భారతదేశ సంస్థానాల ఏకీకరణ అని అన్నారు. ఈ సందర్భంగా సూర్యమహల్ జంక్షన్ నుంచి అంబేద్కర్ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రజని, డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ ఉజ్వల్, డిసిఎంఎస్ అధ్యక్షులు అవినాష్, బెజ్జిపురం స్వచ్ఛంద సంస్థ ప్రసాదరావు, చౌదరి తేజేశ్వరరావు ఆర్‌డిఒ సాయి ప్రత్యూష, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కమ్మినాన చెన్నకేశవరావు, సెట్విస్ సిఇఒ అప్పలనాయుడు, ఐతం కళాశాల డీన్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మందిరంలో

గాంధీ మందిరంలో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వివేకానంద మాట్లాడుతూ ఐక్య భారతావనికి స్ఫూర్తి ప్రధాతగా సర్దార్ వల్లభాయి పటేల్ నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా విగ్రహ సమర్పకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ జి.ఎస్.రామారావుతో కలిసి డిఎస్‌పి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సురంగి మోహన్‌రావు, జామి భీమశంకర్, నిక్కు అప్పన్న, బరాటం లక్ష్మణరావు, నటుకుల మోహన్, చౌదరి రాధాకృష్ణ, కొంక్యాన వేణుగోపాల్, నక్క శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక శాంతినగర్ గాంధీ మందిర ప్రాంగణంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో లయన్ డా పైడి సంధూర, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని, రాష్ట్రీయ ఏక్తా దివాస్‌లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అదనపు ఎస్‌పి కె. వి.రమణ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పోలీసులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు, ఎఒ గోపినాథ్, అధికారులు పాల్గొన్నారు.

లయన్స్ ప్రతినిధులు నివాళి


కొత్తూరు : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు


శ్రీకాకుళం సిటీ : ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు

పట్టణంలోని గాంధీ మందిరం, స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నివాళ్లర్పించారు. కార్యక్రమంలో చైర్మన్‌లు లయన్ కరణం హారికా ప్రసాద్, లయన్ వావిలపల్లి జగన్నాథనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, ఎఒ డా.మునిరామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, డాక్టర్ ముకుంధరావు, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, శ్రీధర్, సింహాచలం, టి.అసిరినాయుడు, గాయత్రి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.సిహెచ్ మధుసూదనరావు ఆధ్వర్యంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త దామోదరరావు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

తొలగని మట్టి ప్రేమ

- ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలం అప్పగింత
- ప్రవాస భారతీయుని ఉదారత

ప్రజాశక్తి- పొందూరు

మన దేశం వెలుపుల జీవిస్తున్నా.. మనసులో స్వదేశంపై ప్రేమను మోసుకెళ్తున్న ప్రవాస భారతీయులు ఎంతోమంది ఉన్నారు. విదేశాల్లో వృత్తిరీత్యా ఉన్నప్పటికీ తన గ్రామ అభివృద్ధిపై గాఢమైన ప్రేమను చూపించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఉదారంగా స్థలాన్ని ఇచ్చి సూర్పిధాయకంగా నిలిచారు తాడివలసకు చెందిన ప్రవాస భారతీయుడు తమ్మినైన అప్పలనాయుడు.

మండలం తాడివలసకు చెందిన తమ్మినైన అప్పల నాయుడు వృత్తిరీత్యా అమెరికాలో ఉంటూ విశాఖపట్నంలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన, అనువైన స్థలం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆయనతో ప్రస్తావించడంతో వెంటనే స్పందించిన ఆయన గ్రామంలో తనకు ఉన్న విలువైన ఏడుసెంట్లు స్థలాన్ని ఉదారంగా అందించేందుకు ముందుకువచ్చారు. గ్రామంలో తనకు 1.5సెంట్లులో ఉన్న పెంకుటిళ్లను గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి దానపట్టా కింద రిజిస్ట్రేషన్ చేసి ఆ పత్రాలను కార్యదర్శి వెంకటరామరాజీవ్‌కు అందజేశారు. అలాగే మరో ఐదున్నర సెంట్లు స్థలంలో గ్రామంలో బాలుర బిసి వసతిగృహం భవనం నిర్మాణానికి అప్పగిస్తూ రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను ఆశాఖ అధికారి బి.అనూరాధకు అప్పగించారు. గతంలో కూడా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10లక్షలు ఫిక్సిడ్ డిపాజిట్ చేయడంతో పాటు రూ.4లక్షలతో భోజనశాల ఏర్పాటు చేశారు. అలాగే గ్రామంలో ఉన్న రామమందిరం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం చేశారు. గ్రామంలో ఉదారంగా స్థలం అందజేయడంపై సర్పంచ్ దంపతులు టి.జగన్నాదం, మణెమ్మలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహనరావు, మాజీ ఎఎంసి చైర్మెన్ అన్నెపు రాము, గ్రామస్తులు తదితరులు ఆయనకు అభినందించారు.


స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులకు అందజేస్తున్న ఎన్ఆర్ఐ అప్పలనాయుడు

యువజనోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి- కవిటి

జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా మండలస్థాయి కళాశాల విద్యార్థులకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన ఉత్సవాలను దేశవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. గ్రామీణ యువతలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడం, వారికి సముచితమైన అవకాశాలు కల్పించడమే ఈ పోటీల ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థులు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కవిత్వం, కథారచన, చిత్రలేఖనం, ఉపన్యాస విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మండల స్థాయి కవిత్వంలో కె.రేష్మ (కళ్యాణి జూనియర్ కళాశాల), కథారచనలో సూరి భారతి (బిఎస్ఆర్), మండల హర్షిని, కె.రేష్మ (కళ్యాణి), చిత్రలేఖనంలో చింటు పాడి (జిజెసి) ప్రథమ, ఎరిపల్లి ప్రమీల (జిజెసి) ద్వితీయ, జోగి మహేంద్ర (జిజెసి) తృతీయ స్థానాలు సాధించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎల్.ఆనంద్, జె.పాపారావు, పి.హరి, జె.సుబ్బారావు వ్యవహరించారు.

ఇచ్ఛాపురం : యువజనోత్సవంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురులో ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు, ఎపి మోడల్ కాలేజీ, కెజిబివి, జూనియర్ కాలేజ్, స్వర్ణభారతి జూనియర్ కాలేజ్, ఆదిత్య జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, ప్రసంగం, జానపద నృత్యం, జానపద గేయం, పోయెట్రీ రైటింగ్‌పై పోటీలు నిర్వహించారు. జానపద నృత్యంలో కెజిబివి విద్యార్థినులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. జానపద గేయ విభాగంలో ఎపి మోడల్ స్కూల్ కాలేజీ విద్యార్థినులు, అలాగే చిత్రలేఖనం విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు విద్యార్థి కప్ప అభిషేక్‌రెడ్డి ప్రథమ స్థానం గెలుచుకున్నాడు. పోయెట్రీ రైటింగ్, ప్రసంగం విభాగంలో కెజిబివి విద్యార్థిని సిహెచ్.సోనీ ప్రథమ బహుమతి గెలుచుకుంది. కథారచన విభాగంలో విష్ణు ప్రియ రథో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు విద్యార్థిని ప్రథమ బహుమతి గెలుచుకుంది. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి, ఎజిఎంఒ, సీనియర్ అధ్యాపకులు ప్రియాసుధాకర్, బాలుర కళాశాల ఎజిఎంఒ నల్లాన రమేష్, బోరుభద్ర సురేష్ కుమార్, పైడి సురేష్ కుమార్, చింతాడ పాపారావు పాల్గొన్నారు.




పూడికలను తొలగిస్తున్న ప్రొక్లెయినర్


అవగాహన కల్పిస్తున్న కామేశ్వరరావు

'ఉపాధి' కూలీలకు అవగాహన

కొత్తూరు : ఉపాధి హామీ పనులపై స్థానిక కుమ్మరి వీధిలో కూలీలకు టెక్నికల్ అసిస్టెంట ఎస్.కామేశ్వరరావు ఆధ్వర్యాన రిసోర్స్, సోషల్, వనరుల చిత్రాలు సిమెంట్ రోడ్లపై రంగవల్లులు వేసి శుక్రవారం అవగాహన కల్పించారు. ఏడాదికి 12 నెలల్లో ఎన్ని రోజులు పనులు కల్పిస్తున్నారో వివరించారు. చెరువుల్లో పనులు ఎలా చేయాలన్నదానిపై అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లో లోతుగెడ్డ శ్రీను పాల్గొన్నారు.

జైహింద్ ఫౌండేషన్ ఉదారత



నగదు అందిస్తున్న సభ్యులు

కవిటి: జైహింద్ ఫౌండేషన్ మరోసారి తన ఉదారత చాటు కుంది. మండలంలోని పొందూరుపుట్టుగకు చెందిన తండ్రీ కొడుకులు రామ్మూర్తి, ప్రణయ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. వీరిలో ప్రణయ్ కోలుకుని ఇంటికి చేరుకోగా, రామ్మూర్తి పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ఈ విషయం తెలుసుకున్న జైహింద్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. తనవంతుగా రూ.8 వేలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోలుగులో చిల్లర దొంగతనాలు

పొందూరు: మండలంలోని లోలుగులో ఇటీవల పలు చిల్లర దొంగతనాలు జోరందుకున్నాయి. రాత్రివేళలో గుర్తు తెలియని వ్యక్తులు దుకాణాల్లో చొరబడి చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల లోలుగు శివారున చిలకపాలెం రోడ్డులో గల పంచముఖి హెరీటల్, కోళ్ల పారంలోని గ్యాస్ సిలిండర్లు, కాటాలు దొంగతనానికి గురయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. వీటికి ముగింపు లేకపోతే పెద్ద దొంగతనాలకు పాల్పడే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొన్నారు. దొంగతనాలను నియంత్రించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మెస్ ఛార్జీలు పెంచాలి



మాట్లాడుతున్న వినోద్‌కుమార్

ప్రజాశక్తి- పలాస

రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ ఛార్జీలను తక్షణమే పెంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని సూదికొండలో పిడిఎస్‌యు కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గత రెండున్నరేళ్లుగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు ప్రభుత్వాలు పెంచడం లేదన్నారు. నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నా, మెస్‌ఛార్జీలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. హైస్కూల్ హాస్టల్ విద్యార్థులకు 1400, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు రూ.1600 మెస్ ఛార్జీలు ఇస్తున్నారని పేర్కొన్నారు. అవీ 2018 ఏడాది నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇస్తున్నారని చెప్పారు. ఇలా అయితే విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా? అని ప్రశ్నించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు రూ.3 వేలు మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న కుక్క, కమాటి, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ ఛార్జీలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, ధనుంజయ్, భరత్, కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి


ఆమదాలవలస : నివాళ్లర్పిస్తున్న సత్యవతి తదితరులు



టెక్కలి : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కృపారాణి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ఆధ్వర్యంలో పట్టణంలోని గేటు కూడలిలో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ దేశ శ్రేయస్సు, దేశాభివృద్ధి కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మహనీయురాలు ఇందిరా గాంధీ.అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొడ్డేపల్లి గోవింద గోపాల్, లఖినేని నారాయణరావు, బస్వా షణ్ముఖరావు, బొడ్డేపల్లి రవికుమార్, లఖినేని సాయిరాం, బొత్స రమణ, గురుగుబెల్లి కృష్ణమూర్తి, దాలయ్య పాల్గొన్నారు.

టెక్కలి : మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుక టెక్కలిలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, డిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావులు పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మతోన్మాద శక్తిల నుంచి దేశాన్ని కాపాడే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశ సమగ్రత పాలన కాంగ్రెస్ వల్లే సాధ్యమవుతుందన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వం దేశానికి అవసరమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోత మధుసూదనరావు, పొట్నూరు ఆనందరావు, కిల్లి రామ్మోహనరావు, టి.బి.జె.గుప్తా, ధర్మారావు, పేడాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

రైతులు జిపిఎస్ పరికరాలు అమర్చుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ధాన్యం కొనుగోలు కోసం వినియోగించే వాహనాల లొకేషన్ ట్రేస్ చేయడానికి జిపియస్ పరికరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పరికరాల ద్వారా వాహనాల కదలికను (రియల్‌టైమ్)లో గుర్తించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం టెక్నీషియన్లు శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు వస్తారని తెలిపారు. వాహనదారులు, రైతులు తమ వాహనాలకు జిపిఎస్ పరికరాలు అమర్చుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వినోద్ - 83095 68377 యుగంధర్ - 9052926903 చంటి - 7093893804 టెక్నీషియన్‌ల ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

కాలువలో పూడికతీత పనులు

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుపాను కారణంగా కాలువలో పూడికలు విపరీతంగా పేరుకుపోవడంతో మున్సిపల్ అధికారులు ప్రొక్లెయినర్‌తో పూడికలు తీశారు. కాశీబుగ్గ మూడు రోడ్ల, ఆర్‌టిసి కాంప్లెక్స్, లేబర్ కాలనీ, మోర్ శివాజీనగర్, లేబర్ కాలనీ, రామకృష్ణ మార్గ్, మొగిలిపాడు తదితర ప్రాంతాల్లో జంగిల్ పనులు చేపట్టారు. పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు పర్యవేక్షించారు.



దీక్ష చేస్తున్న కార్మికులు

కొనసాగుతున్న దీక్ష

ప్రజాశక్తి- మందస

సత్య సాయి క్యాష్యూ పరిశ్రమ తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని చేపడుతున్న నిరవధిక దీక్ష శుక్రవారం కొనసాగుతుంది. డిమాండ్స్ పరిష్కారమయ్యే వరకు దీక్ష చేపడతామని జీడి కార్మికులు స్పష్టం చేశారు. కార్మికుల హక్కులను పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కేశవరావు హెచ్చరించారు. కార్యక్రమంలో జీడి సంఘం నాయకులు డి.మీన, డి.భారతి, బి.వరలక్ష్మి, కె.వరలక్ష్మి, టి.కుమారి పాల్గొన్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశీలన

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని దిమిలాడ, రాంపురం పంట పొలాలను జెడి జె.త్రినాథస్వామి, వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు గుంటూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం రీసెర్చ్ డైరెక్టర్ బి.వి.సత్యనారాయణ, అనకాపల్లి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.ముకుందరావు, రాగోలు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎం.మధుకుమార్, ఆమదాలవల ఎఆర్ఎస్ చిట్టిబాబులు, ఉదయభావన, శ్రీనివాసు, ఎం.శ్రీనివాస్ బృందం నీటిలో ఉన్న పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు, ఎఒ పి.శ్రీకాంత్‌వర్మ పాల్గొన్నారు.


పంట పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు